## 25న ఉపాధి భవన్‌లో జాబ్‌మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఉపాధిభవన్‌లో ఈ 25న జాబ్‌మేళా నిర్వహిస్తారని మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్‌మేళాలో హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్, భారత్ బయోటెక్, మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్ల కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపింది. దీనికి పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ చదివిన 18 నుంచి 27 సంవత్సరాలలోపు వయసు గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. జీతం రూ.13,500 నుంచి రూ.30,000 వరకు ఉంటుందని, టెక్నీషియన్, విజువల్ ఇన్‌స్పెక్టర్స్, క్వాలిటీచెకింగ్, అసెంబ్లింగ్ ఆపరేటర్, ప్రొడక్షన్ స్టాఫ్ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. బయోలాజికల్ ఫార్మాలో 10, ఇంటర్ 18 నుంచి 40 సంవత్సరాల లోపు అభ్యర్థులకు రూ.13,500 జీతంతో ల్యాబ్ టెక్నీషియన్ అండ్ హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

# వదలని వాన

- నేలకూలిన వరి చేలు
- జలమయమైన రోడ్లు
- నీటమునిగిన పల్లపు ప్రాంతాలు
- నేలకొరిగిన వృక్షాలు, దెబ్బతిన్న వరి చేలు

ఉప్పలగుప్తంలో ప్రధాన రహదారిపై వర్షంనీరు

కపిలేశ్వరపురంలో వర్షాలకు నేల నంటిన వరిచేలు

ఎస్. యానాంలో వర్షపు నీటితో నిండిన ప్రధాన రహదారి, ఇనసెట్‌లో నేలకొరిగిన చెట్టు

ప్రజాశక్తి - యంత్రాంగం

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం ప్రభావంతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ వర్షాలు గురువారం కురిశాయి. వర్షాల ప్రభావంతో రోడ్లు జలమయమయ్యాయి. పలుచోట్ల పంటలు నేల వాలాయి. పలుచోట్ల వృక్షాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**రామచంద్రపురం:** తీవ్ర అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వర్షాలు, ఈదురు గాలులకు తొలకరి వరి చేలు నేలనంటాయి. కె.గంగవరం మండలంలోని పాతకోట, పామర్రు, యండగండి ప్రాంతాల్లో పలు పంటచేలు నేలమట్టమయ్యాయి. దీంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. ఎప్పటికప్పుడు వర్షం నీరు వరి చేలలో నిలవకుండా మురికి కాలువలలోకి దింపు కోవాలని తద్వారా పంట నష్టం అధికంగా జరగకుండా నివారించవచ్చని కె.గంగవరం మండల వ్యవసాయ అధికారి సద్గుణ మూర్తి తెలియజేశారు. భారీ వర్షాలకు పలు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలకు కురిసే అవకాశం ఉండటంతో పంట నష్టం వాటిల్లే అవకాశం ఉంది. తొలకరికి సుమారు 17500 ఎకరాల్లో వరి పంట పండిస్తున్నారు. ప్రస్తుతంపంట చేతికి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే విత్తనాల ధాన్యం మాసూళ్లు చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పలు వరి చేలల్లో నీరు నిలిచిపోగా పలుచోట్ల నేలవాలాయి. దీనిపై మండల వ్యవసాయ అధికారి టివిఆర్.మణిదీప్ రైతులకు పలు సూచనలు చేశారు. కోతకు వచ్చిన పంటను మరో వారం రోజులు పాటు కోయవద్దని, అదేవిధంగా వర్షం నీటిని మురికి కాలువలోకి దించుకోవాలని, నేలవాలి కోతల సిద్ధంగా ఉన్న పంటపై ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలని, పల్లపుప్రాంతాల్లో ఉన్న ధాన్యాన్ని మెరక ఎగువ ప్రాంతాలకు తరలించుకోవాలని, ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు కప్పుకోవాలన్నారు.

**కపిలేశ్వరపురం:** మండలంలో గురువారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. వర్షం కారణంగా డ్రెయినేజీలు పొంగి పొర్లడంతో రోడ్లు జలమయంగా మారడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. మండలం లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు వరి చేలు నేలనంటాయి. పలుచోట్ల ఈనికదశలో వరి చేలు ఉండగా, కొన్ని ప్రాంతాల్లో పంట దశకు రావడం, నేలనంటడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంట చేతికి వచ్చే సమయంలో వర్షపు నీటిలో చేలు ముంపుకు గురవడం పట్ల ఆవేదన చెందుతున్నారు. ఇటుక బట్టీలకు వర్షం నీరు కారణంగా ఇటుక పాడైపోయిందని యజమానులు వాపోతున్నారు. పలుచోట్ల ఉద్యాన పంటలకు నష్టం వాటిని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉప్పలగుప్తం:** మండలంలో ఎడతెరిపి లేని వర్షం కురియడంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎస్.యానంలో రహదారుల పక్కన ఉన్న మీడియం మురుగు కాలువలు ఉప్పొంగి నీరు రహదారులపైకి ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై చెట్లు నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోనే మండలంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 79.2 మిల్లీ అత్యధిక వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

**కాట్రేనికోన:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులు వీయడంతో కరెంటు స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. చెయ్యేరు గ్రామంలో కరెంటు స్తంభం ఆర్అండ్‌బి రహదారిపై పడిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగాయి. కందికుప్ప గ్రామంలో భారీ వృక్షం నేలకొరిగి ఆర్అండ్‌బి రహదారిపై పడిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోను లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ఆయా గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆధ్వర్యంలో ముంపు నీటిని తరలించే పనులు చేపట్టారు. ఎక్కడికి అక్కడ జనజీవనం స్తంభించిపోయింది. మండల వ్యాప్తంగా డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు నీట మునిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

**సఖినేటిపల్లి:** భారీగా సఖినేటిపల్లి మండలం అతలాకుతలం అయింది. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ముంపునీటితో ఇబ్బందులు పడుతున్నారు. రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ఆదేశాలతో సఖినేటిపల్లి పంచాయతీ సిబ్బంది లోతట్టు ప్రాంతాల్లో ముంపు నీటిని మళ్లించే పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు పర్యవేక్షణలో, కార్యదర్శి తాడి యేసు పారిశుధ్య సిబ్బందితో సంజీవయ్య కాలనీ, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, కపాపేటలలో ముంపు నీరు తరలింపు చర్యలు చేపట్టారు. నీరు తరలి పోకుండా అడ్డుగా ఉన్న చెత్తను తొలగించారు. నీరు నిల్వ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మోటార్ పంపు సాయంతో నీటిని తోడటం జరిగింది. అదేవిదంగా జెసిబితో ఉపయోగించి నీరు తరులెందుకు పనులు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో స్థానికులు పంచాయితీ సిబ్బందికి సహకరించారు.

**మామిడికుదురు:** భారీ వర్షాలకు నగరం, మామిడికుదురులలో 216వ జాతీయ రహదారి నీట మునగడంతో వాహనదారులు అవస్థ ఎదుర్కొన్నారు. గెద్దాడ, మొగలి కుదురు వీవర్స్ కాలనీ, పలు గ్రామాలలో కాలనీలు జలమయమయ్యాయి. మండలంలోని కొన్ని ప్రాం తాల్లో వర్షాల కు వరి చేలు నేలనంటాయి. పలుచోట్ల ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పనపల్లిలో భారీ వర్షానికి జలమయమైన రహదారి

కె.గంగవరం మండలంలోని పాతకోట వద్ద నేలకొరిగిన వరి చేలు

కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామంలో నేలగొరిగిన భారీ వృక్షం

సఖినేటిపల్లి గ్రామంలో ముంపు నీరు తొలగించేందుకు చర్యలు

ద్రాక్షారామ-యానాం రోడ్డులో ధాన్యంపై బరకాలు కప్పిన రైతులు

రవికుమార్‌కు మద్దతుగా ఆర్‌టిసి పరిరక్షణ సమితి

## వర్షంలోనూ కొనసాగిన రిలే దీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించి, బస్సులను నడపాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవి కుమార్ చేపట్టిన రిలే దీక్ష గురువారం భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా యథావిధిగా కొనసాగింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సమైక్యాంధ్ర శిబిరం వద్ద రవి కుమార్ చేస్తున్న రిలే దీక్ష గురువారం 13 రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు ఆర్‌టిసి పరిరక్షణ పోరాట సమితి నాయకులు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడు తూ రవికుమార్ ప్రజా ప్రయోజనార్థం వర్షాన్ని లెక్క చేయకుండా ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులకు బస్టాండ్ లోనే బస్సులు ఎక్కి, దిగే విధంగా మౌలిక సౌకర్యాలు కల్పించి, నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌లో 24 గంటలు బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసు కోవాలని దీక్ష చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వీడాలన్నారు. నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌కు బస్సులు రాకపోకలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రవికుమార్‌కు సంఘీభావంగా దీక్షలో చికురుమిల్లి ఓం నమ శ్శివాయ, కన్నిడి వెంకట రమణ, గుర్రాల రాం బాబు, గోడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'




## లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ప్రతిపాదనలు

ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి - మామిడికుదురు

లంక గ్రామాలకు సాగునీటి సదుపాయం కల్పించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ విషయమై అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లిప్రతిపాదనలు పంపించామని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పాశర్లపూడి వయా బి.దొడ్డవరం-పెద్దపట్నంలంక ఆర్అండ్‌బి రోడ్డుకు, సిఆర్ఐఎఫ్ నిధులు రూ.14.50కోట్ల ప్రాజెక్టులో నిర్మించబోయే కాజ్‌వే, సిసి రోడ్డు, బిటి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, బి.దొడ్డవరం సర్పంచ్ చెల్లుబోయిన శివరామ సుబ్రహ్మణ్యం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ, ఈ రోడ్డు దుస్థితిపై లంక గ్రామాల ప్రజలు పలుమార్లు తెలిపిన నేపథ్యంలో సమస్యకు పరిష్కారంగా ఈ రహదారి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించామన్నారు. అఖండ 'గోదావరి జలాలను ఇంటింటికి అందించేందుకు నాగుల్లంక వద్ద ఇటీవల శంకుస్థాపన చేశామన్నారు. నది కోత నివారణకు గ్రోయిన్లు, రివిట్మెంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి త్వరలో నిధుల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. అమలాపురం వెళ్లేందుకు దగ్గర మార్గమైన బి.దొడ్డవరం పాశర్లపూడి బాడవ లింక్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపిటిసి సభ్యుడు వాసంశెట్టి వెంకటరమణ ఎంఎల్ఎ గిడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో టిడిపి కో కన్వీనర్ డివివి.సత్యనారాయణ, నగరం ఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, రజ్వి, కూటమి నాయకులు విళ్ళ సుబ్బారావు, మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు,జాలెం శ్రీనివాసరాజా, తుండూరి బుజ్జి, బోనం రాజ్యలక్ష్మి, పాశర్లపూడి పిఎసిఎస్ ఛైర్మన్ మంద గాంధీ, పెదపట్నం లంక ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, ఆర్అండ్‌బి డిఇ, ఎఇ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

## ఉపాధి హామీ గ్రామ సభలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి, నల్లూరు, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో 2026-2027 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల వివరాలను గ్రామ సభలో ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, పంపన శ్రీనివాసులు చదివి వినిపించారు. జాబ్ కార్డు కలిగిన వారు ఇకెవైసి చేయించుకోవాలని జెఇ రవికుమార్ వివరించారు. టేకిలో 46 పనులు, నల్లూరులో 33 పనులు గుర్తించినట్లు తెలిపారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కలు నాగమణి, కార్యదర్శి కె.రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, శ్రీనివాస్, మేట్లు, ఉపాధి కూలీలు, రైతులు, పాల్గొన్నారు.

టేకి గ్రామ సభలో మాట్లాడుతున్న జెఇ రవికుమార్

## వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా గురువారం వాడపల్లి గ్రామంలో వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా పార్లమెంట్ పరిశీల కురాలు జక్కంపూడి విజయలక్ష్మి కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ముందుగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని అనంతరం ఆలయం వెనుక ఉన్న కళ్యాణ మండపంలో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఈ నెల 28న జరగబోవు నియోజ కవర్గ ర్యాలీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జక్కంపూడి విజయలక్ష్మి కోటి సంతకాల సేకరణలో భాగంగా మొదటి సంతకం చేశారు. జగ్గిరెడ్డి కూడా సంతకం చేసి అనంతరం అందరి చేత సంతకాలు చేయించారు. అనంతరం మండల కన్వీనర్లకు, మండల పరిశీలకులకు, గ్రామ పరిశీలకులకు గ్రామ కమిటీలు మరియు కోటి సంతకాల సేకరణ పాంప్లెట్లు అందజేశారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

## కార్యాలయాల వద్దే ఎంఆర్‌సి నిర్మించాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న చోటే ఎంఆర్‌సి కార్యాలయాన్ని నిర్మించాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జ్యోతిబసు అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ వద్ద ఉపాధ్యాయులతో ఆయన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకా లంగా మండల వనరుల కేంద్రం లేక ఇబ్బంది పడుతున్నారని, ఆత్రేయపురం మండలంలో ఇటీవల రూ.53లక్షల నిధులతో నూతన మండల వనరుల కేంద్రం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. మండల వనరుల భవనాన్ని మండలకేంద్రంలో గల అన్ని కార్యాలయాలు సమీపాన మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆత్రేయపురం ఎంపిడిఓ బికెఎస్ ఎస్.వెంకట్‌రామన్‌కు వినతిపత్రం అందజేశారు.

మండల ప్రజా పరిషత్ వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

## క్రీడోత్సవాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు రెండవ దఫా కోనసీమ క్రీడోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై గురువారం విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహణకు క్రమబద్ధమైన ప్రణాళిక, సమయపాలన విద్యార్థులు పాల్గొనేలా వాతావరణం కల్పించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. క్రీడా కమిటీలను వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థి ప్రతినిధులను కలిపి కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజుల క్రీడాపోటీలప్లాన్ సిద్ధం చేయాలన్నారు. బడ్జెట్ ప్రణాళికలో క్రీడా పరికరాలు, బహు మతులు, నీటి సదుపాయం, ప్రథమ చికిత్స మొదలైన వాటికి ఖర్చు అంచనాలు రూపకల్పన చేయాల న్నారు. తరగతి వారీగా జట్లను లేదా వ్యక్తిగత ఆటగాళ్లను నమోదు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడలో పాల్గొనేలా అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఆటకు టైమ్ టేబుల్ తయారు చేసి నోటీసు బోర్డుపై ప్రదర్శించాల న్నారు. ప్రిలిమినరీ రౌండ్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ క్రమంగా ప్లాన్ చేయాలన్నారు. ఆటల మధ్య విశ్రాంతి సమయం ఇవ్వాలన్నారు సదుపాయాలు కల్పన తో పాటుగా భద్రతపై దృష్టి పెట్టాలన్నారు.ఫస్ట్ ఎయిడ్ కిట్, తోపాటుగా తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరన్నారు. విద్యార్థులు నియమాలు పాటిస్తున్నారా లేదా అన్నది తప్పని సరిగా పర్యవేక్షించాలన్నారు. ముగింపు బహుమతుల ప్రధానం సమయంలో పిల్లల తల్లిదండ్రులు హాజరుకావాలన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో బాలురకు 60 మీటర్ల లాంగ్ జంప్, బాల్ త్రో లెమన్ స్పూన్ నిర్వహిం చాలని అన్నారు. బాలికలకు 60 మీటర్ల లాంగ్ జంప్, బాల్ త్రో, లెమన్ స్పూను నిర్వహించాలన్నారు. ఉన్నత పాఠశాల ఇంటర్మీడియట్ తరగతులకు చెందిన బాలురకు బ్యాడ్మింటన్ డబుల్ బాస్కెట్‌బాల్ (జిల్లా స్థాయి) చదరంగం, కబడ్డీ, కోకో, పవర్‌లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ నిర్వహించాలన్నారు. పోటీల నిర్వహణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఇఓ సలీం బాషా, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు కె.ఈశ్వరరావు, ఎఎస్ఎస్.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్

## పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువ లేనివని కాకినాడ జిల్లా పోలీసు కమాండెంట్ విఠల్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు బీర హనుమంతరావు అధ్యక్షతన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకలు విఠల్ ముఖ్య అతిథిగా పాల్గొని విధి నిర్వహణలో అమరుడైన బొక్కా వెంకటేశ్వర రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 ఏళ్ల క్రితం స్పెషల్ పోలీసుగా పని చేస్తూ విధి నిర్వహణలో అసువులు బాసిన వెంకటేశ్వరరావు ఈ ప్రాంత వాసి అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.సత్యనారాయణ, సుబ్బారావు లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకినాడ జిల్లా పోలీస్ కమాండంట్ విఠల్

దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న డిసి

## వాడపల్లిలో నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకు గురువారం కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన బొమ్మారెడ్డి కృష్ణరెడ్డి, వాణి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.101,116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

ఇఒకు కంప్యూటర్ సిస్టమ్‌ల అందజేత

## భీమేశ్వర ఆలయానికి కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం భీమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లకు ద్రాక్షారామ కరూర్ వైశ్యాబ్యాంక్ రెండు కంప్యూటర్ సిస్టమ్స్, కె.గంగవరం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఒక కంప్యూటర్ సిస్టంను బహూకరించారు. ఆలయ ఇఒ అల్లు దుర్గ భవానీకి గురువారం దేవస్థానం కార్యాలయం వద్ద వీటిని అందజేశారు.

## నేడు, రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఈ నెల 24, 25 తేదీల్లో (శుక్రవారం, శనివారం) ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వైద్య శిబిరాన్ని పైప్‌లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ ట్రి హాస్పిటల్స్, ఫౌం డేషన్ బెంగళూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపింది. ఈ వైద్యశిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభిస్తారని, అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలియజేసింది.పురుషులకు, మహిళలకు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేసింది.

# నేరాలు ఘోరాలు

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన చిట్యాల శివారులో గురువారం చోటు చేసుకుంది. చిట్యాలకు చెందిన కట్ల మణికంఠ, ఎన్‌కె.రఘుల్ అన్నదేవరపేట నుంచి స్కూటీపై చిట్యాల వైపు వస్తున్నారు. అన్నదేవరపేటకు చెందిన బొర్రా రామకృష్ణ చిట్యాల నుంచి అన్నదేవరపేట పొలం పనులు ముగించుకుని బైకుపై వస్తున్నారు. వీరు చిట్యాల శివారుకు వచ్చేసరికి ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి – రావులపాలెం

ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందినట్లు ఎస్ఐ జి.చంటి తెలిపారు. పోలీసులు వివరాల ప్రకారం.. గురువారం ఉదయం ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అడపాల కోటమ్మ (61) పని నిమిత్తం ర్యాలి నుంచి రావులపాలెం వచ్చింది. తిరిగి ఆమె పనిముగించుకుని ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్ వస్తుండగా తణుకు వైపు నుంచి రావులపాలెం బస్టాండ్ వద్దకు వస్తున్న భీమవరం డిపోకు చెందిన బస్సును ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆమెను 108 అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తర లిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. మృతురాలి మనవడు ఉండవల్లి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాణసంచా కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి – వాల్లు

అక్రమంగా బాణసంచాను నిల్వ చేసిన కేసులో పరారీలో ఉన్న వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. ఈనెల 17న వాగులు శివారు చిక్కాల రోడ్డులో ఎటువంటి అనుమతి లేకుండా బాణసంచాను నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఐదుగురి నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పందిరి నారాయణ పరారయ్యాడు. ఈనేపథ్యంలో గురువారం అన్నవరంను అరెస్టు చేసి ఎజెఎఫ్‌సిఎం కోర్టులో హజరుపర్చగా నిందితునికి న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

## కత్తి తలపై పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి – సఖినేటిపల్లి

మండలంలోని దూబచర్లలో పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కత్తి జారీ తలపై పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన సునీల్ పామాయిల్ గెలలు కోసేందుకు గురువారం కూలి పనికి వెళ్లాడు. గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కత్తి జారీ సునీల్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొత్తపేట

కె.అగ్రహారం సమీపంలో బైక్ అదుపుతప్పి ఎన్ఎస్.వెంకటనగరం గ్రామానికి చెందిన రేగిడి దేవుడు (33) మృతి చెందినట్లు ఎస్ఐ జి.రామకృష్ణ తెలిపారు. ఎన్ఎస్.వెంకటనగరం నుంచి కొంటందులూరు మరొకరితో కలిసి బైకుపై వెళ్తారు. తిరిగి వస్తుండగా రోడ్డుపై బైక్ స్కిడ్ అవ్వడంతో బైక్ అదుపుతప్పి పడటంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికులు 108లో గాయపడిన వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. దేవుడికి బలమైన గాయం కావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

చెక్కులను అందిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి – మండపేట

ఐదేవీయ ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థిక సాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 25 మందికి రూ.12,79,254 మంజూరయ్యింది. ఈ చెక్కులను గురువారం మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు చేతులమీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సిఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో సహాయం అందించిన తమను ఆదుకున్నందు కుకు సిఎం చంద్రబాబుకు, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరభద్ర, ఆయా గ్రామాల కూటమి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయోగీశ్వరుల జయంతి

ప్రజాశక్తి – ముమ్మిడివరం

భగవాన్ బాలయోగీశ్వరుల జయంతిని ఆశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీ హరీష్ మాధుర్, ఎంఎల్ఎ సుబ్బరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, తాడి నరసింహారావు, గొల్లకోటి దొరబాబు, దాట్ల బుచ్చి రాజు, నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, కాశి మునికుమారి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాల దిగుబడిని పెంచేందుకు వినూత్న సంస్కరణలు

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి – అమలాపురం

జిల్లాలో పశువుల సంతతి, పాడి పశువుల పోషణ ద్వారా పాల దిగుబడిని పెంచేందుకు వినూత్న సంస్కరణలను తీసుకురానున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పాడి రైతులు వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, పశుగ్రాస దాణా ఉత్పత్తి దారులు, పశుసం వర్ధక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పాడి పశువుల సంతతి తగ్గడంతో పాటు పాల దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో పశువుల సంతతి మెరుగుదల, గర్భధారణకు, చూడి పశువుల గర్భం నిలిచేలా, మరియు పాల దిగుబడి పెంచేలా బోటల్ మిక్సర్ దాణా తక్కువ ధరకు ఇప్పించే విధంగా చర్యలపైనా పశు ఆరోగ్యానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పశుగ్రాస అభివృద్ధికి రాయితీపై విత్తనాలు అందిస్తామని, జిల్లావ్యాప్తంగా ఫ్యాక్స్ ద్వారా రైతులకు ప్రస్తుతం ఎరువులు విత్తనా లు రాయితీలతో అందిస్తామన్నారు. అదే తరహాలో పోషక విలువలు కలిగిన సంపూర్ణ దాణా 50 కేజీల కిట్టును రాయితీతో సరఫరా చేసేందుకు కామదేను వల్లభ వంటి ప్రముఖ దాన సంస్థలతో పోషక విలువలు కలిగిన పాల దిగుబడిని పశు సంతతిని పెంచే విధంగా దాణా సరఫరా చేసేందుకు సంప్రదింపులు చేస్తున్నా మని జిల్లావ్యాప్తంగా తక్కువ సరసమైన ధరకే లభించే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఈ విధానం అమల్లోకి వస్తుందని తద్వారా పాడి రైతులకు మేలు చేకూరుతుందన్నారు. పాల దిగుబడిని బట్టి దాణా ఆయా నిష్పత్తిలో విధంగా గింజల్లో ఉంటుందని ఆ మేరకు పోషక విలువలను విశ్లేషణ చేస్తు 50 కేజీల బ్యాగ్ పై ముద్రించి మార్కెట్ ధర రూ.1200 ఉన్నప్పటికీ ఫ్యాక్స్ ద్వారా రూ 1000 లకే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ యొక్క పోషక విలువలు కలిగిన దాణా తయారీలో అవసరమైన మొలాసిస్ తెలంగాణ నుండి తెప్పించే అంశంపై అధ్యయనం చేయాల్సి న్న రు. మినిరల్ ప్రోటీన్ జొన్న తదితర పోషక విలువలను సమీకరించుకొని స్థానికంగా పౌడర్‌గా రూపొందించి రైతులకు అందించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు దాణా సంస్థలు తమ అభిప్రాయాలను క్రోడీకరించి జిల్లా యంత్రాం గానికి తెలపాలన్నారు. అదేవిధంగా పశుసంవర్ధక సహకార దాన ఏజెన్సీలు సరఫరాకు సంబంధించి ఒక అంగీకార పత్రాన్ని సమర్పించాలన్నారు. దాణా ఐడెంటి పెట్టిన మూడు రోజుల్లో సరఫరా చేస్తామ న్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు ఏడి ఉమామహేశ్వర్ రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

### సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుతో పలు ప్రయోజనాలు

పురపాలక సంఘాల పరిధి లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనేక రకాల ప్రయోజనాలు, ఆర్థిక లబ్ధిని పొందవచ్చునని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఎపి ఐడిఐసిఎల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బ్యాంకు ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, ఒస్ట్రిక్ సోలార్ సిస్టమ్స్, వికెఆర్ఎం, ఆర్యా సొల్యూషన్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘాల భవనాలు, వీధి దీపాలు, నీటి పంపులు, శానిటేషన్ ప్లాంట్లు మొదలైనవి ఎక్కువ విద్యుత్ వినియోగించే అవకాశం ఉందని విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా దీర్ఘకాలం పాటు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చునని సూచించారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు పెట్టుబడి వ్యయాన్ని బ్యాంకు ద్వారా రుణం పొంది యూనిట్ స్థాపించుకొని మొదటి ఐదు సంవ త్సరాలలో విద్యుత్ బిల్లులు కట్టే సొమ్మును బ్యాంకు వాయిదా లకు చెల్లించి పూర్తిగా రుణ విముక్తులు కావచ్చునని మిగిలిన 20 సంవత్సరాలు పురపాలక సంఘానికి నిరంతరాయం గా ఒక పైసా అదనపు ఖర్చు లేకుండా విద్యుత్ బిల్లులు ఆదావుతాయని ఆ నిధులను పట్టణ అభివృద్ధి కి కేటాయించుకుని వెసులు బాటు లభిస్తుం దన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటుతో విద్యుత్ అవస రంలో పూర్తిగానే స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చున్నారు. కౌన్సిల్ తీర్మానంతో యూనిట్ మంజూరు చేయవచ్చు కని సంప్రదాయ శక్తి వనరులపై ఆధారపడకుండా పర్యావరణ హితంగా ఉండేలా విద్యుత్ నిరంతర సరఫరా ఎంపిక ఉంటుందన్నారు. ప్రభుత్వానికి చెల్లించే విద్యుత్ బిల్లు ఖర్చు మిగులుతుందన్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, నిర్వహణ, రిపేర్లకు స్థానిక ప్రజలకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎపి ఐడిఐసిఎల్ ఎ. బి. రాజేశ్వరి, ఎల్‌డిఎం కేశవవర్మ, ఒస్ట్రిక్ సోలార్ సిస్టమ్స్ ప్రతినిధి రాజేష్ గ్రంధి, వికెఆర్ఎం.ఆర్యా సొల్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రత్యూష విద్యాసంస్థల అధినేతను కలిసిన జి.వి.రావు

## హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణకు కార్యాచరణ

ప్రజాశక్తి – రామచంద్రపురం

మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించారు. దీనిలో భాగంగా పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రత్యూష విద్యాసంస్థల అధినేత మురళిని హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్‌గా ఆహ్వానిస్తూ ఆయన కుటుంబ సభ్యులను జి.వి.రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ప్రతిపాదన పట్ల మురళి ఆయన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచి సానుకూలంగా స్పందించినట్లు జి.వి.రావు తెలియజేశారు. మురళి ద్వారా 30 మంది సభ్యత్వం తీసుకొనడానికి కార్యచరణ రూపొందించినట్లు రావు వివరించారు. కార్యక్రమాన్ని దశలవారీగా విస్తృతం చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు జి.వి.రావు వివరించినట్లు తెలిపారు. ఈ క్లబ్ ద్వారా పేదలకు ఉచిత ఆహార పంపిణీకి రావు సన్నాహాలు చేస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైద్య విద్యార్థులు

## వైద్య విద్య ప్రయివేటీకరణపై బిఎస్‌పి ధర్నా

ప్రజాశక్తి – అమలాపురం

ఐజేవీల రాష్ట్ర ప్రభుత్వం వైద్యవిద్యను ప్రయివేటీకరిస్తూ సుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. జిల్లా బిఎస్‌పి అధ్యక్షులు భూషి జాన్ మోషే అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం వద్ద వైద్య పోరాట ధర్నా నిర్వహించారు. ఆనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గెద్దం సంపత్ రావు, కొల్లాబత్తుల సత్యం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 50 శాతం వైద్య సీట్లను ప్రయివేటు సంస్థలకు అమ్ముకుంటే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మొత్తం 100 శాతం ప్రయివేటు సంస్థలకు అమ్ముకోవడం ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలను డాక్టర్లు కాని ఇవ్వకుండా చేయడమేనని విమర్శించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న నిరుద్యోగులను విద్యార్థులను ప్రజలను అందర్నీ మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని సామాజిక వర్గాలకు అన్ని విషయాలలో మేలు జరుగుతుందని అన్నారు. ఈ ధర్నాలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్, కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం, అంబేద్కర్ జిల్లా ఇన్చార్జి కుసుమ వెంకటేశ్వరరావు, వాకలపల్లి భీమారావు, ఉపాధ్యక్షులు జక్కుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అయినవిల్లి ప్రియదర్శిని, కోశాధికారి కాండ్రేగుల గంగరాజు, అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు, అధ్యక్షుల పెయ్యల ప్రతాప్, గన్నవరం అధ్యక్షులు తాడి రాంబాబు, రాజోలు అధ్యక్షులు నల్లి ప్రసాద్ రావు, ముమ్మిడివరం అధ్యక్షులు బదుగు భీమేష్, కొత్తపేట అధ్యక్షులు గుర్రపు కొత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత జయరాజ్‌కు నాయకుల పరామర్శ

లక్ష్మణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్ తండ్రి లక్ష్మణరావు ఐదేవీల అనారోగ్యంతో మృతి చెందారు. పితృవియోగంతో బాధపడుతున్న జయరాజ్‌ను, కుటుంబ సభ్యులను గురువారం పలువురు నాయకులు పరామర్శించారు. లక్ష్మణరావు చిత్రపటానికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడిసేట్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో గోవపరం సర్పంచ్ కుంచే బల్వెయ్యవాటాకు(ఐటాబు), ఎంపీటీసీల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్ట ఆప్పారావు, మాజీ సర్పంచ్‌లు గెద్దం సురేష్ బాబు, నక్కా సంపత్ కుమార్, నాయకులు పరమట రాజశేఖర్, బదుగు శ్రీను,నేరేడుమిల్లి శ్రీను, పందిరి సుబ్బారాజు తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి – రామచంద్రపురం

రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ద్రాక్షారామం పోలీసులు స్థానిక గురువారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. దీనిపై రాజమండ్రి నుంచి విచ్చేసిన నిఘాన సోదరులు బుర్రకథ రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్రాక్షారామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ మాట్లాడుతూ సైబర్ నేరాల వల్ల ఫోన్లు హ్యాక్‌చేసి ఫోన్ పే పిన్ నెంబర్లు తెలుసుకుని బ్యాంకు సొమ్ములు కాజేస్తున్నారని వివరించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితులు 1930 నెంబరుకు ఫోన్ చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ద్రాక్షారామం స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఆరోగ్యశ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలి

ప్రజాశక్తి – ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం తక్షణమే ఆరోగ్య శ్రీ సేవలను పునరుద్ధరించాలని వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడు పితాని బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ వైద్య సేవలను గత నెల 24 నుంచి ఒ.పి, ఈనెల 10 నుంచి అత్యవసర సేవలను నిలిపివేసిన కూటమి ప్రభుత్వం స్పందించక పోవడం దుర్మార్గమన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2,700 కోట్ల బకాయిలు చెల్లించకుండా దాట వేత ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ సేవలు అందక ప్రజలు కోల్పోతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి బకాయిలను విడుదల చేసి, తక్షణమే ఆరోగ్య శ్రీ వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైసిపి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి, పేదల పక్షాన న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## అత్యాచార ఘటనలు సిగ్గుచేటు

ప్రజాశక్తి – రామచంద్రపురం

రాజమండ్రి, తుని ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో చదువుతున్న బాలికలపై అత్యాచార సంఘటన జరగడం రాష్ట్రానికి సిగ్గుచేటని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సాంఘిక సంక్షేమశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇలాంటి దారు ణాలు జరుగుతు న్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో భద్రత వ్యవస్థ పూర్తిగా పతనమైందని, విద్యార్థులు ఫిర్యాదు చేసేంతవరకు హాస్టల్ వార్డెన్, ఎస్ డబ్ల్యూఓ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఈ ఘటనలో ఎఎస్‌డబ్ల్యూ, ప్రిన్సిపల్‌ను తక్షణం సస్పెండ్ చేసి, హాస్టల్ నిర్వహణపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్‌యు ఉద్యమాలకు దిగుతుందని హెచ్చరించారు. పిడిఎస్‌యు నాయకులు కె.నవీన్, ఎం.మనో హర్, పిట్టల నాయకులు ఎ.భీమ శంకరం, అంబటి కృష్ణ, చింతా రాజా రెడ్డి పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని సమీక్షిస్తున్న డిఇఒ డాక్టర్ సలీం బాషా

## టీచ్ టూల్‌తో బోధనా పద్ధతులపై అధ్యయనం

ప్రజాశక్తి – రావులపాలెం

టీచ్ టూల్ ద్వారా బోధనా పద్ధతులను అధ్యయనం చేయవచ్చునని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనా పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందని డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా అకడమిక్ మోనటరింగ్ అధికారి పి. రాంబాబు టీచ్ టూల్ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో డిఇఒ సలీమ్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంఇఒ పి.రామారావు మాట్లాడుతూ జిల్లాలో 451 మంది టీచ్ టూల్ అబ్జర్వర్స్‌కు త్వరలో మండల స్థాయిలో శిక్షణ పొందిన 44 మంది మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆనంతరం వీడియోస్ షో ద్వారా శిక్షణ జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఆర్‌పిలు బి.శివగణేష్, అప్పారి శశికుమార్, ఎన్.సుధాకర్‌బాబులు టీచ్ టూల్ అబ్జర్వేషన్స్‌పై మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణనిచ్చారు.

### 'పది' మెరుగైన ఫలితాలు సాధించాలి

పదవ తరగతి ఫ్రక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. స్థానిక జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించారు. ఆనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన వెంట రామచంద్రపురం డివైఇఒ పి.రామలక్ష్మణమూర్తి, ఎంఇఒలు ఆర్.ఎస్.వి.కుమార్, పి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని మద్దతు ధరకు సేకరించాలి

ప్రజాశక్తి – అమలాపురం

జిల్లాలో ఈ సీజన్లో పండిన ధాన్యం సేకరణకు ఎలాంటి టార్గెట్లు విధించకుండా రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరకు సేకరించాలని ఎపి కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. విజయవాడ లోని రాష్ట్ర పౌర సరఫరా శాఖ కార్యాలయం లో గురువారం పౌర సరఫరా సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఢిల్లీ రావు ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమం లో లీగల్ ప్రతినిధి వడ్డి నాగేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి – మామిడికుదురు

విజయవాడకు చెందిన సర్గల బాలాజీ గంగారత్నం దంపతులు, వారి కుటుంబ సభ్యులు గురువారం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని దర్శించి, స్వామివారి శాశ్వత నిత్యాన్న ప్రసాద ట్రస్ట్ కు రూ.10,116 విరాళంగా అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు. దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## స్కౌట్ అండ్ గైడ్‌తో దేశభక్తి, క్రమశిక్షణ

ప్రజాశక్తి – రావులపాలెం

స్కౌట్ అండ్ గైడ్ కార్యక్రమంతో విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని సమగ్ర శిక్షా అకడమిక్ మోనిటరింగ్ అధికారి, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో స్కౌట్ మాస్టర్స్ ట్రైనింగ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దడంలో స్కౌట్ అండ్ గైడ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రారంభించబడిన బాలభటుల ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, బాధ్యత పొందుతున్న ఉపాధ్యాయులు ఉండాలన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ ఉద్యమంలో చేరిన విద్యార్థులకు సేవా పద్ధతులను అనుసరించేలా శిక్షణ ఇవ్వాలని, సదా సమాజ సేవలో ఉండేలా వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు ఇచ్చే శిక్షణను స్కౌట్ మాస్టర్స్ సద్వినియోగం చేసుకుని, ఏఎంఒ ప్రతి పాఠశాలలో విద్యార్థులతో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లను బలోపేతం చేయాలన్నారు. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన 83 మంది స్కౌట్ టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంఇఒలు ఆర్.వి.వి.కుమార్, పి.శ్రీనివాస రాజు, పాఠశాల హెచ్ఎం జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, MADDALA SHRESTA, D/o. Maddala Immaniel, D.No. 14-144/A, Kotta Colony, Seethanagaram, Undeswarapuram, E.G. District, A.P., Pin: 533293, I have changed my name from MADDALA SMILY (Old Name) to MADDALA SHRESTA (New Name). Hence forth I am being called MADDALA SHRESTA, D/o. Maddala Immaniel, for all purpose.

**PUBLICATION**
**IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION, AMALAPURAM**
**HMOP No 206 of 2023**

Between:
Palepu Darma Rao ...Petitioner
Vs
Palepu Kanaka Maha Lakshmi, W/o. Darmarao, D/o. Ardhani Rama Krishna, D No 3-56/2, Near Sai Baba Temple, Pallam, Katrenikona Mandal ...Respondent

The above named petitioner has instituted a petition U/Sec 13 (ia) and (ib) of Hindu Marriage Act against you and the same stands posted to 05-11-2025 at 10.30 AM for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence expatre as per Law.

//by the orders of the Hon'ble court)
DVVS MURTHY, Advocate
Amalapuram Amalapuram
Dt 12-10-2025 Cell: 98483 44577

**మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**EP30/2025 in OS.116/2020**

Between:-
Pusarapu Leela Veera Venkata Krishna Prasad, S/o. Venkateswara Rao, Hindu, Male, 42 years Private Employee, D.No.2-11-64, Nidadavole, E.G.Dist. ...D.Hr
And
1) Penugonda Vijayalakshmi and Others. ...J.Drs
To.
3) Penugonda Nagamani, W/o.Late Suresh, Hindu, Female, 34 years, House Wife,D.No. 9-1-81, Main Road, Kovvur, E.G.Dist.
4) Penugonda Murali Krishna, S/o. Late. Suresh, Hindu, Male 12 years, D.No. 9-1-81, Main Road, Kovvur
5) Penugonda Jagadeeswari, D/o. Suresh, Hindu, Female, 10 years, D.No.9-1-81, Main Road, Kovvur, E.G.Dist. J.Drs 4 & 5 are being Minors represented by their natural Guardian and mother i.e.,3rd JDr Penugonda Nagamani.J, Drs

ఈ నెంబరు వారెంట్లు గ్రంథంలో ఆర్డర్ 21రూల్ 46 సి.పి.సి ప్రకారం నోటీసులు 3 టు 5 జెడిఆర్‌లకు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా అమలు జరుగనందున సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలుకు కోర్టు వారి వల్ల ఉత్తర్వులు కాబడి ది.29-10-2025వ తేదీన ఉదయం గం.10.30 నిలకు 3టు5 జెడిఆర్లు హాజరు నిమిత్తం వాయిదా వేయబడినది. కావున సదరు 3 టు 5 జెడిఆర్లు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షముగ తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

టి.యన్.వి.సూర్యప్రకాష్
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్

**మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో**
**E.P. NO.31/2019, O.S. NO.44/2015**

Between:-
శ్రీ శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి దేవస్థానం, కాకినాడ, By it's Founder Family Member ...DHR
And
కోట ఆదినారాయణ, S/o సూర్యనారాయణ ,హిందూ, వ్యవసాయం & వ్యాపారం, అయినవిల్లి, అయినవిల్లి మండలం, డా.బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా ...Jdr

**వేలం ప్రకటన**

పై నెంబరు డిక్రీ ప్రకారం Dhr/వాదికి ఇందలి Jdr/ప్రతివాది వలన రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు Jdr/ప్రతివాది స్థిరాస్తి హక్కు భుక్తములలో ఉన్న ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారి వద్ద ది.07-11-2025 వ తేదీన ఉదయం గం 10.30ని లకు బహిరంగ వేలం వేయబడును. కావున పాటదారులు 1/4 వ వంతు ధరావత్తు సొమ్ముతో హాజరై వేలం పాడుకోవచ్చును. ఇందుకు అవసరమైన సమాచారమును Dhr అడ్వకేట్ ను గాని శ్రీ కోర్టు వారి ఆఫీసులో తెలుసుకొనవలెను.

**వేలం ఆస్తి వివరం**

ఇది వరలో తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుత డా.బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, అయినవిల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఆర్.ఎస్. పట్టం RS.No.382/1 లో భూమి Ac.2-31 సెంట్లలో Ac.1-10½ సెంట్లకు హద్దులు:
తూర్పు: పంట బోదె, దక్షిణం: పంట బోదె
పడమర: పంట బోదె, ఉత్తరం: శ్రీ రామచంద్ర మూర్తి స్వామి వారి దేవస్థానం భూమి, ఇందలి కొబ్బరి తోట పంట సహా
మార్కెటు విలువ
DHR Value: 2,21,000/-
Aimin Value:

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కళా వెంకట్రావు
Dhr తరుపు అడ్వకేటు
అమలాపురం,సెల్ :9440147955

**CHANGE OF NAME**

I, GANTA LAKSHMI (New Name) W/o. Gangadhar Previously called GANTA LAXMI KUMARI (Old Name), R/o.3-50/1, Battelanka Village Malkipuram Mandal, Dr Ambedkar Konaseema District. AP. Pin 533254. Now changed my name from GANTA LAXMI KUMARI (Old Name) to GANTA LAKSHMI (New Name) hence forth I will be Called as GANTA LAKSHMI (New name) for all purpose.

**Change of Name & Date of Birth**

I, Akbar Basha Shiek, S/o. Subedar Shiek, Resident of D.No.5-29, Near Water Tank, Samisragudem Village, Nidadavole, Nidadavole Mandal, E.G District, hereby inform that in my Passport No.K2207113, my name and Date of Birth are wrongly mentioned in my passport i.e. Shaik Akbar Basha (Old Name) & Date Birth is 10-06-1977 (Wrong Date of Birth) instead of Akbar Basha Shiek (New Name). & Date of Birth 27-07-1984 (Correct Date of Birth) Therefore, from today onwards, please use the correct name of my name as Akbar Basha Shiek (New Name) for all further purposes.

**In the Court of the Junior Civil Judge Anaparthi**
**O.S.No.37/2025**

Between:-
Canara Bank, Anaparthi Branch, Anaparthi, Rep.by its Branch Manager & its Authorized Officer. ...Plaintiff
And
Seeli Sundaramma(died)and Others ...Defendants
D4. Seeli Kishore, S/o.(late) Seeli Sundaramma, Business, R/o. D.No.5-86, Ambedkar Nagar, Yeditha, E.G.Dist.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది Seeli Sundaramma చనిపోయినందున ఆమె వారసులైన 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మిమ్ములను నిమిత్తం ది.30-10-2025 తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ వరోక్షమున తీర్మానించబడును.

వేముల్ల వెంకటరమణమూర్తి
అడ్వకేట్,కాకినాడ
సెల్.9866033899

**IN THE COURT OF THE III ADDL. DISTRICT & SESSIONS JUDGE, KAKINADA**
**O.S.No.104/2016**

Between:
Kanumuri Siva Gopal and others ...Plaintiff
and
Nalam Kameswara Rao & others ...Defendants
To: Defendants:
17) Nalam Viswanadham, S/o. Late Ramakrishna, Business, D.No.70-3-50, Venkateswara Dal & General Merchants, Friends Colony, Ramanayyapeta, Kakinada.
20) Yenduri Durga, W/o. Hanumantha Prasad Nageswar, C/o. Nalam Viswanadham, S/o. Late Ramakrishna, Business D.No.70-3-50, Venkateswara Dal & General Merchants, Friends Colony, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో 17వ మరియు 20వ ప్రతివాదులైన మీకు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీకు పేపరు నోటీసు నిమిత్తం ది.29-10-2025 సంబంధ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
భద్రరాజు సుబ్బారావు
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9390209021

**NOTICE**
**IN THE HIGH COURT OF ANDHRA PRADESH : AMARAVATHI**
**C.R.P. 375 OF 2025**

Between:
K.Nirmala Rao and Others ...Petitioners
and
Sanku Vijaya Kumar and Others ...Respondents
R1) Sanku Vijaya Kumar, S/o. Govinda Rajulu, aged 48 years, D.No.44-7-5, Mallipudi Vari Street, Jagannaikpur, Kakinada.
R2) Sanku Lakshmi Sulochana, W/o. Vijaya Kumar, aged 44 years, D.No.44-7-5, Mallipudi Vari Street, Jagannaikpur, Kakinada.
R5) Pulipati Prasad, S/o. Srirama Murthy, aged 39 years, D.No.17-5-3, Sappa vari veedhi, Seethampeta, Rajahmundry.

In the above matter the Hon'ble High Court of A.P. pleased to order notice on 26-9-2025 to you for appearance either personally or through Advocate after two weeks from the said order. Otherwise the matter will be disposed off in your absence.

M.BALANAGA SRINIVAS,
Advocate
High Court of Andhra Pradesh, Amaravathi